క్లుప్తంగా

నోడల్ అధికారుల నియామకం

సత్యవేడు: జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించే సచివాలయాల్లో విధుల పర్యవేక్షణకు సచివాలయాల నోడల్ అధికారులను నియమించినట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. మండలలో కే. సుమలత,(ఈసీ. ఉపాధి హామీ), ఎంఎం.ప్రసాద్ (ఏఈఈ పీఆర్), స్వర్ణలత (ఏపీఎం వైఎస్సార్ క్రాంతి పథం), ఆర్. మురళి (అగ్రికల్చర్ ఏఓ), డి.కృష్ణయ్య (ఉపాధి ఏపీఓ), బాబు (ఇరిగేషన్ ఏఈ), ఉష(ఎంఈఓ-2), భానుప్రకాష్(ఆర్‌డబ్ల్యూఎస్), కే.రవి(ఎంఈఓ-1) నియమితులయ్యారు.

నవోదయకు ఎంపిక


దితీష్‌కుమార్


దవళిత్ సాయి

పిచ్చాటూరు: మండలంలోని కీళపూడికి చెందిన కె.దితీష్‌కుమార్, డి.దవళిత్ సాయి జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారు. 6వ తరగతి ప్రవేశానికి ఏప్రిల్‌లో నిర్వహించిన ఎంట్రన్స్‌లో వీరిద్దరూ ఎంపికయ్యారు. ఇద్దరూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే.

బకాయిలు చెల్లించని దుకాణాలకు తాళం


దుకాణాలకు తాళం వేస్తున్న పురపాలక సంఘ సిబ్బంది

శ్రీకాళహస్తి: పట్టణంలోని పురపాలక సంఘ సముదాయంలో బకాయిలు చెల్లించని దుకాణాలకు మంగళవారం ఆర్ఐ నారాయణరెడ్డ ఆధ్వర్యంలో తాళాలు వేశారు. కమిషనర్ బాలాజీనాయక్ మాట్లాడుతూ, షాపింగ్ కాంప్లెక్స్‌లో అధిక మొత్తంలో బకాయిలు ఉన్న గదుల యజమానులకు పలుమార్లు నోటీసులు ఇచ్చినా వారు స్పందించకపోవడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గదులకు తాళాలు వేసినట్లు తె లిపారు. కార్యక్రమంలో బాలచంద్రయ్య, రవికాంత్, హరి, కృష్ణయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

తల్లీబిడ్డ అదృశ్యంపై ఫిర్యాదు


కుమారుడితో మమత(ఫైల్)

ఏర్పేడు: మండలంలోని పాతవీరాపురంలో తల్లీ బిడ్డ అదృశ్యంపై భర్త ఫిర్యాదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి మంగళవారం తెలిపారు. ఫిర్యాదు మేరకు.. పాతవీరాపురానికి చెందిన శంకర్‌రెడ్డి భార్య మమత 5 నెలల కుమారుడితో గత నెల 26న ఆస్పత్రికి వెళుతానని ఇంటి నుంచి బయలు దేరింది. ఇప్పటి వరకు ఇంటికి రాలేదు. బంధువులు, స్నేహితుల ఇళ్లలో, పలుచోట్ల వెతికారు. ఆచూకీ లభించక పోవడంతో భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆచూటీ తెలిసిన వారు 9440900729 నంబరుకు సమాచారం అందించాలని సీఐ చెప్పారు.

'ఫిజయోథెరపీ'లో మరింత మెరుగైన సేవలు

- ఈఎస్ఐ సూపరింటెండెంట్ శ్రీనాథ్


కాల్ రేడియో ప్రతినిధులతో ఈఎస్ఐ వైద్యులు

తిరుపతి కల్చరల్: కార్మిక రాజ్య బీమా ఆస్పత్రి ఫిజియోథెరపీ విభాగంలో మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. మంగళవారం కాల్ రేడియో ప్రతినిధులు శ్రీధర్, యోగేశ్వర్ రూ.2లక్షల విలువైన లేజర్ థెరపీ, అనాల్జెసిక్ పల్సర్, పీఈఎంఎఫ్, ఐఎఫ్‌టి పరికరాలను ఈఎస్ఐ ఆస్పత్రికి వితరణ చేశారు. వీటిని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ ఏపీఎస్ ప్రసాద్, వైద్యులు సునీత, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బీఎస్ నోయెల్ వినోద్ తదితరులు లాంఛనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, ఈఎస్ఐ ఆస్పత్రిలో ఫిజియోథెరపీ విభాగంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచే కాకుండా అన్నమయ్య, కడప తదితర జిల్లాల వాసులు సైతం వైద్యసేవలకు వస్తుంటారన్నారు. ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి, నడవలేని స్థితిలో వచ్చిన వారు ఫిజియోథెరపీతో యథాస్థితికి వచ్చిన వారెందరో ఉన్నారన్నారు. ప్రస్తుతం కాల్ రేడియో ప్రతినిధులు అందజేసిన ఆధునిక పరికరాలతో మరింత మెరుగైన వైద్యసేవలు అందిస్తామని ఫిజియోథెరపిస్ట్ చెప్పారు. అనంతరం దాతలను సన్మానించారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ అమ్ములు, ఫిజియోథెరపీ శిక్షణ విద్యార్థినులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


రాజులపాలెం గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ఏర్పేడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. మండలంలోని రాజులపాలెం, రాజులపాలెం బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మంగళవారం సాయంత్రం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని 316 కుటుంబాలను కలిశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాజులపాలెం, బీసీ, ఎస్టీ, ఎస్సీ కాలనీల్లో ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు, మురుగునీటి కాల్వల నిర్మాణాలు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు ఎమ్మెల్యేకు నివేదించారు. సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందిస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఏ ముఖ్యమంత్రీ అమలు చేయనన్ని సంక్షేమ పథకాలను జగనన్న అమలు చేస్తున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను సైతం అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. టీడీపీ హయాంలో అప్పటి పాలకులు ఎన్నికల సమయంలో మాత్రమే కనిపంచేవారని..తాము మాత్రం నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, జెడ్పీటీసీ తిరుమలయ్య, ఎంపీపీ గీత, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచ్ సుబోస్ చంద్రబోస్, కో-ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధికార ప్రతినిధి మునికృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు కూనాటి రమణయ్య, మునిరత్నంరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రత్నయ్య, వరదయ్య, సుబ్రమణ్యం, రమేష్, రవిచంద్ర, గోవర్ధన్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు


ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

- సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం

కేవీబీపురం : రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇవ్వడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం మండలంలోని కండ్లూరులోగడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఆయా కుటుంబాలు పొందని పథకాల లబ్ధిని సంక్షేమ బుక్‌లెట్లతో వివరించారు.

పలు సమస్యలకు పరిష్కారం

గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, పంట కాలువలు..తదితర సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే స్థానిక అధికారులతో మాట్లాడి పలు సమస్యలకు తక్షణ పరిష్కారం చూపారు. తాగునీరు, రోడ్డు సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి తనకు నివేదికను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమై రానున్న ఎన్నికలను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న పోషకాహారం, భోజన వసతులను ఎమ్మెల్యే పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు ఎమ్మెల్యే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మునిలక్ష్మి, జెడ్పీటీసీ మునెమ్మ, ముఖ్య నేతలు నందకుమార్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బొర్రా మాధవి రెడ్డి, దూడల మాధవరెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధనుంజయ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులతో పాటు తహసీల్దార్ శ్రీదేవి, ఎంపఐ లక్ష్మీపతి, ఎంపీడీఓ రామచంద్ర పాల్గొన్నారు.

నేడు నాగలాపురంలో..

పిచ్చాటూరు: నాగలాపురం మండల కేంద్రంలోని పడమర దళితవాడలో బుధవారం ఉదయం 8 గంటల నుంచి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు మండల వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అపరంజిరాజు తెలిపారు.

మెప్మా బజారు ప్రారంభం


మెప్మా బజార్‌లో వస్తువులను పరిశీలిస్తున్న పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయం పరిధిలో మెప్మా బజార్‌ను మంగళవారం ఏర్పాటు చేశారు. స్వయం సహాయక బృందాలు తయారు చేసిన వస్తువులను ప్రదర్శనకు ఉంచారు. ఈ ప్రదర్శనను తొట్టంబేడు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి ప్రారంభించారు. కొన్నింటిని కొనుగోలు చేసి ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. ఇంటి వద్దనే ఖాళీ సమయాల్లో జ్యూట్‌బ్యాగులు, మగ్గం వర్క్, కుట్టు శిక్షణ, సబ్బుల తయారీ తదితర వస్తువులను తయారీలో శిక్షణ పొంది కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉండవచ్చని, సాధికారత దిశగా పయనించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం ప్రసాద్, గ్రూప్‌సభ్యులు పాల్గొన్నారు.

సదాశివపురంలో చైన్ స్నాచింగ్

ఏర్పేడు: సినీ ఫక్కీలో ఓ మహిళ మెడలోని బంగారు చైన్, తాళిబొట్టును లాక్కుపోయిన సంఘటన మంగళవారం మండలంలోని సదాశివపురంలో చోటుచేసుకుంది. ఏర్పేడు సీఐ శ్రీహరి తెలిపిన వివరాలు..గ్రామానికి చెందిన సులోచనమ్మ చిల్లర దుకాణం నిర్వహిస్తోంది. ఉదయం 5 గంటలకు నిద్రలేచి వాకిలి చిమ్ముతుండగా ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై దుకాణం వద్దకు వచ్చారు. పెట్రోలు కావాలని ఆమెను అడిగారు. ఆమె పెట్రోలు ఇచ్చింది. మళ్లీ తమకు కూల్‌డ్రింక్ కావాలని అడగడంతో సులోచనమ్మ భర్త దుకాణంలోకి వెళ్లాడు. ఇదే అదనుగా భావించిన ఆ యువకులు సులోచనమ్మ మెడలోని 4 సవరాల బంగారు చైన్, తాళిబొట్టును లాక్కొని శ్రీకాళహస్తి వైపు పరారయ్యారు. వీటి విలువ రూ.2 లక్షలు ఉంటుందని బాధితురాలి తెలిపింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

ఆర్టీసీలో డ్రైవర్లకు ఆహ్వానం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఆర్టీసీలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన డ్రైవర్లను ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ రాజవర్ధన్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు తమ డ్రైవింగ్ లైసెన్స్‌ను తీసుకుని తమ కార్యాలయంలో పనివేళల్లో కలవాలన్నారు.



వరదయ్యపాళెం: కొంతకాలంగా మండలంలో తడ-శ్రీకాళహస్తి ప్రధాన రోడ్డు మార్గం కడూరు సమీపంలోని కరుణానది వంతెనపై పెద్దఎత్తున గుంతలు పడ్డాయి. దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందిపడుతూ గుంతలలో తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై స్థానిక కడూరు యువకులు దృష్టి సారించారు. స్వచ్ఛందంగా తామే గుంతల పూడ్చివేతకు పూనుకున్నారు. వెట్ మిక్స్ కంకర వేసి పూడ్చివేశారు. పలువురు వాహనదారులు వారిని అభినందించారు. ఇప్పటికైనా ఆర్ అండ్‌బీ శాఖ అధికారులు స్పందించి వంతెనపై మరమ్మతులకు పూనుకుని గుంతలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

టీడీపీ ధర్నాతో ప్రజలకు అవస్థలు


నాగలాపురం మండలం సుబ్బానాయుడు కండ్రిగలో బారులుతీరిన వాహనాలు

- 5 కిలోమీటర్ల పొడవునా బారులు తీరిన వాహనాలు

పిచ్చాటూరు: నాగలాపురం మండలం సుబ్బానాయుడు కండ్రిగ వద్ద ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారంటూ టీడీపీ ఇన్‌చార్జ్ హెలన్, మాజీ ఎమ్మెల్యే హేమలత ఆధ్వర్యంలో నియోజకవర్గ టీడీపీ శ్రేణులతో కలిసి జాతీయ రహదారిపై ధర్నా చేశారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రోడ్డును దిగ్బంధించడంతో ఇరువైపులా (సురుటుపల్లె నుంచి బైటకొడియంబేడు వరకు) సుమారు 10 కిలోమీటర్లు పొడవునా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో 3 గంటల పాటు వాహనదారులు, ప్రజలు ఎటూ వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ స్తంభించడంతో నాగలాపురం ఎస్ఐ హనుమంతప్ప, సత్యవేడు ఎస్ఐ పురుషోత్తం రెడ్డి స్పందించారు. తమ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ క్లియర్ చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు టీడీపీ శ్రేణులు వెనుతిరిగాయి.

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం


మాట్లాడుతున్న ఎంఈఓ మునిసుబ్రమణ్యం


ఏర్పేడు: మాట్లాడుతున్న హెచ్ఎం నిర్మల్‌కుమార్


శ్రీకాళహస్తి :మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

బుచ్చినాయుడుకండ్రిగ : ప్రభుత్వ బడుల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఇవ్వాలని మండల విద్యాశాఖాధికారి మునిసుబ్రమణ్యం కోరారు. మంగళవారం మండలంలోని కల్లివెట్టు జెడ్పీ హైస్కూలులో ప్రధానోపాధ్యాయులు రూపేష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యాబోధనతోపాటు జగనన్న విద్యాకానుక ద్వారా ఉచితంగా విద్యాసామగ్రిని ఇస్తున్నట్లు తెలిపారు. బడి ఈడు, బడి బయట ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం నాడు-నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ మున్నెయ్య, ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, వేణుగోపాల్, సురేష్‌బాబు, జగన్నాథం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించండి

ఏర్పేడు: పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని బండారుపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిర్మల్‌కుమార్ కోరారు. మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లలో పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ స్కూళ్లలో అన్ని మౌలిక వసతులున్నాయని, తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలోనే చేర్చాలని కోరారు.. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, ద్వారకనాథ్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి మండలంలో..

శ్రీకాళహస్తి: ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారని పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అన్నారు. మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీ సమావేశాలు నిర్వహించారు. తొండమనాడు ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య మాట్లాడారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యారంగంలో అమలు చేస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ముచ్చివోలు, ఓబులాయపల్లె, వెలంపాడు, పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, చంద్రబాబు, వెంకటరమణ, టీచర్లు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక బీసీ హాస్టల్ ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని వార్డెన్ సాల్మన్‌రాజ్ కోరారు. మంగళవారం ఆయన విద్యార్థుల ప్రవేశానికి దరఖాస్తులను తల్లిదండ్రులకు అందజేశారు. బీసీ హాస్టల్‌లో ప్రవేశం కోసం ఇప్పటికే 28 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

'జగనన్న సురక్ష'తో మరింత మేలు


సత్యవేడు : మాట్లాడుతున్న నియోజకవర్గ నోడల్ అధికారి చెన్నయ్య


బుచ్చినాయుడుకండ్రిగ: ఫోన్ యాప్‌లో సమస్యలను అప్‌లోడ్ చేస్తున్న ఎంపీడీఓ

సత్యవేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు, పలు రకాల సర్టిఫికెట్లు అందించి మరింత మేలు చేయడానికే 'జగనన్న సురక్ష'కు శ్రీకారం చుట్టిందని నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ డి. చెన్నయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాయంలో ఎంపీడీఓ, సచివాలయ కార్యదర్శులకు జగనన్న సురక్షపైరి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ, అర్హులైన వారికి నవరత్నాల పథకాలు, అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వడానికి సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. జగనన్న సురక్ష కార్యక్రమం సర్వే నిర్వహించిన గ్రామాల్లో 100శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసేలా విధులు నిర్వహించాలన్నారు. ఎంఈఓలు కే.రవి, ఉష, ఇన్‌చార్జి ఈఓపీఆర్డి ముని రవికుమార్, ఉపాధి ఏపీఓ డి.కృష్ణయ్య, కే.సుమలత, ఎంఎం.దేవిప్రసాద్, భానుప్రకాష్ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన

బుచ్చినాయుడుకండ్రిగ: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు, అవసరమైన సర్టిఫికెట్లు అందించేందుకు కృషి చేయాలని ఎంపీడీఓ నరసింహరావు ఆదేశించారు. మంగళవారం నీర్పాకోటలో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులతో కలసి ఇంటింటికీ వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. సమస్యలు తెలుసుకుని ఫోన్ యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, ఈ నెల 30 వ తేదీ వరకు సచివాలయాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అందించబోయే సేవలపై సిబ్బంది అవగాహన కల్పిస్తున్నామన్నారు. జూలై 1 నుంచి 22 వరకు సచివాలయాలు వద్ద ప్రత్యేక క్యాంపుల ద్వారా ప్రజల నుంచి అన్ని రకాల వినతులకు ప్రభుత్వం పరిష్కారం చూపుతుందన్నారు. 11 ధ్రువీకరణ పత్రాలను అర్హులకు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుబ్బారావు, వీఆర్ఓ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడులో..

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) : తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల ప్రత్యేకాధికారి బి.భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్లకు జగనన్న సురక్షపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, అర్హులైనప్పటికీ పథకాలు పొందని వారిని వలంటీర్లు ప్రతి ఇంటినీ సందర్శించి గుర్తించాలని, అలాగే వారికి ఏయే సర్టిఫికెట్లు అవసరమో తెలుసుకోవాలన్నారు. జూలై 5 నుంచి ప్రతి కుటుంబానికి కావలిసిన సర్టిఫికెట్లు ఇస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో మొక్కలు నాటారు. అలాగే, జేసీఎస్ మండల కన్వీనర్ భక్తవత్సలం, ఎంఎల్ఓ సురాజ్ ఆధ్వర్యంలో బసవయ్యపాళెం, సాంబయ్యపాళెం సచివాలయాల్లో వలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ వేర్వేరు కార్యక్రమాల్లో ఎంపీడీఓ సురేష్‌బాబు, శ్రీకాళహస్తి అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రశేఖర్, సచివాలయ కన్వీనర్లు కె.సుబ్బరాయులు, మునిరాజ, ప్రకాష్, ఈశ్వరరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, సచివాలయ గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం మండలంలో..

వరదయ్యపాళెం: జగనన్న సురక్షను విజయవంతం చేయడంలో గ్రామ వలంటీర్లు కీలకపాత్ర పోషించాలని మండల జేసీఎస్ కన్వీనర్ చిన్నా కోరారు. మంగళవారం ఆయన మండలంలోని కడూరు, చిన్న పాండూరు, పెద్ద పాండూరు సచివాలయాల్లో గ్రామ వలంటీర్లు, గృహ సారథులతో సమావేశమయ్యారు. సాంకేతిక కారణాలతో గతంలో సంక్షేమ పథకాల మంజూరుకు నోచుకోని పేద కుటుంబాల లబ్ధిదారులను గుర్తించి అధికారుల దృష్టి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఓ ప్రసాద్, మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, స్థానిక సర్పంచులు సునీత (కడూరు), శ్యామల (చిన్న పాండూరు), కవిత (పెద్ద పాండూరు) పాల్గొన్నారు.

అర్హులను గుర్తించండి

నారాయణవనం: జగనన్న సురక్ష సర్వేలో అర్హత ఉండి పథకాలు, సేవలు అందని వారిని గుర్తించి, న్యాయం చేయాలని ఎంపీపీ దివాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు కోరారు. మంగళవారం మండలంలోని నారాయణవనం-1, వీకే పాళ్యం, కసిమ్మిట్ట సచివాలయాలలో అవగాహన సమావేశాలను నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాల కోసం వినతులను స్వీకరించిన రోజునే సచివాలయ పరిధిలో సర్వీసు చార్జీలు లేకుండా అందించడానికి కృషి చేయాలని సూచించారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు సుదర్శనరెడ్డి, వైస్ ఎంపీపీ శివశంకర్, సర్పంచ్‌లు శారద, శశికళ, ధర్మలింగ, సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పొన్నుస్వామి, రవి, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


తొట్టంబేడు : మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి భాస్కర్‌రెడ్డి


తొట్టంబేడు : మాట్లాడుతున్న మండల జేసీఎస్ కన్వీనర్ భక్తవత్సలం


వరదయ్యపాళెం : మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ చిన్నా


నారాయణవనం : మాట్లాడుతున్న కోనేటి బాబు